# ఆంధ్ర విద్వత్ పరిషద్(రి)





**Ref le no**: SH/2024 /27 **Date**: 27-11-2024, 8.00 p.m **Rajamahendravaram,**

జయ శ్రీ పంపావిరూపాక్ష, జయ శ్రీ బదరి నారాయణ,

జయ శ్రీ ద్వారకాధీశ , జయ శ్రీ శారదా,

జయ శ్రీ చంద్ర మౌళీశ్వర , జయ ఆది శంకరాచార్య,

తేదీ : కార్తీక కృష్ణ ద్వాదశీ బుధవారము, 27-11-2024, 7.00 p.m

స్థలము : శ్రీ రాజమహేంద్ర నగరము ,

పరమపూజ్య బదరి జ్యోతిర్మఠ , ద్వారకా శారదాపీఠ జగద్గురు శంకరాచార్యుల బ్రహ్మీభూత ధర్మ సామ్రాట్ ధర్మ సామ్రాట్ జగద్గురు శంకరాచార్యుల శిష్యులు

పరమ పూజ్య స్వామి శ్రీ గోవిందానంద సరస్వతి ,

విషయము : శ్రీ శృంగేరీ మఠము ప్రక్షాళణ విషయమై "శృంగేరీ మఠము", శ్రీ శ్రీ భారతీ తీర్థ స్వామి శ్రీ చరణులు , శ్రీ విధుశేఖరభారతి వారికి మీరుచేయు, మీ నుంచి జరుగుచున్న అధర్మ, అవైదిక , కార్యముల , సనాతన ధర్మ వర్ణాశ్రమ ధర్మ విరుద్ధ, శ్రీ శ్రీ శ్రీ అది శంకరాచార్యుల వారి సిద్ధాంతములకు సంపూర్ణ విరుద్ధముగా, అధర్మ మార్గములో మీ పయనం, ప్రవర్తన, వ్యవహారములు , కార్యములు ఇత్యాది విషయముల, అధార్మికులైన, పతితులైన సదానంద సరస్వతి , అవిముక్తేశ్వరానంద విషయములో వీరి ఇరువురిలో కలసి మీరు చేయు ధర్మ ద్రోహము కార్యములు , జ్యోతిర్మఠము , ద్వారకా మఠము ను కబ్జా చేసుకోవలెనన్న దురాశ ,

సనాతన వర్ణాశ్రమ విధానమును భ్రష్టుపరుచు విధానముగా "వైశ్యులకు పరమహంస పరివ్రాజక సన్యాసి దీక్షా విధానము చేయించటం ఇత్యాది" ప్రస్తుతము ఈ విషయము ధర్మపరిరక్షణ , లోక జన హితము ను దృష్ఠిలో ఉంచుకొని , ఆదిశంకరాచార్యులవారి, వారి ఆమ్నాయ పీఠాల పరిరక్షణ విషయములను దృష్ఠిలో ఉంచుకొని , మీరు తప్పు అని యావత్ భారతావనికి , జ్యోతిర్మఠానికి , ద్వారకా మఠానికి ద్రోహమును తలబెట్టు కార్యములకు ప్రత్యక్ష ప్రోత్సాహము ,

పై బదరి, ద్వారకా పీఠ బ్రహ్మీభూత జగద్గురు శంకరాచార్యులు వారి దీక్షిత శిష్యులు పరమహంస పరివ్రాజక స్వామి శ్రీ గోవిందానంద సరస్వతీ వారి ఖండన, ఈ విషయమై మీకు బహిరంగ పత్రము , మరియూ ''శాస్త్ర చర్చ / విద్వత్ / శాస్త్రర్థమునకు", ఆహ్వానము, ఈ విషయమై మీరు ప్రమాణ యుక్తమైన సమాధానములు చెప్పలేని యెడల, చెప్పకుండగా తప్పించుకొని పోవు పక్షమున మిమ్ములను అధర్ములుగా , నకిలీగా, ఉద్ఘోషణ

శృంగేరీ మఠము, శ్రీ శ్రీ భారతీ తీర్థ స్వామివారు, శ్రీ విధుశేఖరభారతి చేయు అవైదిక, అధర్మ, అశాస్త్రీయ, మరియూ కోర్ట్ ధిక్కార నేరము ఇత్యాది కార్యములను మేము "పరిషత్" మూలకంగా సంపూర్ణముగా ఖండించు చున్నాము,

శ్రీ భారతీ తీర్థ స్వామివారికి , శృంగేరీ మఠము, కర్నాటక, వినయపూర్వక నివేదనా పత్రము, అయ్యా మీరు చేయు అధర్మ అవైదిక కార్యములను మేము సంపూర్ణముగా ఖండించు చున్నాము, ( అయ్యా మన్నించాలి, ఎప్పటివరకూ మీరు మాకు , యావత్తు సనాతన సమాజానికి , మాప్రశ్నలకు ధర్మశాస్త్ర బద్దమైన, స ప్రమాణమైన సమాధానములు ఇవ్వరో అప్పటివరకూ మీకు "జగద్గురు / శంకరాచార్యులు / శారదా పీఠాధీశ్వరులు" ఇత్యాది అత్యంత పవిత్రమైన ఉపాధులను ఉపయోగించుట ధర్మముకానందున ఇక్కడ ఈ ఉపాధులను మీకు ఉపయోగించలేకపోతున్నాము )

శ్రీ విధుశేఖరభారతి శృంగేరీ మఠము, కర్నాటక, ప్రస్తుతము ఆంధ్ర దేశములో ( రాజమహేంద్రవరం, తుని ) లో పర్యటనలో ఉన్న మీరు, మీకు కొన్ని ప్రశ్నలు మీరు ''జగద్గురు"

అని, ‘‘శంకరాచార్య” అని ‘‘శ్రీ శారదా పీఠాధీశ్వరులు” అని, మహాస్వామి అని గతకొన్ని సంవత్సరాలుగా విజయయాత్ర పేరుతో ఇప్పటికే అనేక మంది జనాలని , ప్రజలను , సమాజమును, ప్రభుత్వమును, కోర్ట్ లను , సనాతన ధర్మమును , ఆదిశంకరాచార్యులవారిని మోసము చేస్తూ ఆయన సిద్ధాంతాలకు విరుద్ధముగా ప్రవర్తిస్తున్నందుకు ఒక నకిలీ బాబాగా, నకిలీ ‘‘విజయ యాత్ర” తో తిరుగుతున్నందుకు మిమ్మల్ని ప్రశించుచున్నాము , సావధాన పరుచుచున్నాము, మీరు మా ఈ ప్రశ్నలకు సమాధానము ఇచ్చెదరని భావించుచున్నాము,

**మాపక్షము :** మీరు ‘‘జగద్గురువు” కాదు, మీరు ‘‘శంకరాచార్య” కాదు, మీరు ‘‘శ్రీ శారదా పీఠాధీశ్వరులు” కాదు, మీరు ‘‘మహాస్వామి వారు” కాదు , సనాతన వర్ణాశ్రమ విధానమును భ్రష్ఠుపరుచు విధానముగా

"వైశ్యులకు పరమహంస పరివ్రాజక సన్యాసి దీక్షా విధానము చేయించటం ఇత్యాది", ‘‘2500 సంవత్సరములు కాలము క్రింద అవతరించిన శ్రీ శ్రీ అది శంకరాచార్యుల కాలము విషయములో ధర్మ విరుద్ధముగా 1200 అని సత్యము అబద్ధము చెప్పుట, శ్రీ ఆదిశంకరాచార్యులకు ద్రోహముచేయుట” గతకొన్ని సంవత్సరాలుగా " విజయయాత్ర" పేరుతో మీరు జనాలని, ప్రజలను , సమాజమును, ప్రభుత్వమును, కోర్ట్ లను, సనాతన ధర్మమును , ఆదిశంకరాచార్యులవారిని మోసము చేస్తూ ఉండుట , ఆమ్నాయ పీఠ పరంపరకి విరుద్ధముగా, శ్రీ శ్రీ ఆదిశంకరాచార్యులవారు ఏర్పరచిన మఠామ్నాయ మహానుశాసనము , ఆదేశములకు సంపూర్ణముగా విరుద్ధముగా ప్రవర్తించుచున్నారు , ఒక నకిలీ బాబాగా, నకిలీ ‘‘విజయ యాత్ర” తో తిరుగుతున్నందుకు ఈ పత్రము మూలకంగా ముమ్ములను సావధాన పరుచుచున్నాము, ప్రశించుచున్నాము , మీకు ‘‘2’’ రోజులు సమయము అవకాశము ఇచ్చుచున్నాము "విజయ యాత్ర" అని పేరుపెట్టుకొని ‘‘జగద్గురువు” అని పేరు పేరు పెట్టుకొని భక్తులను, ధర్మమును , ఆది శంకరాచార్యుల ను మోసము చేస్తున్న మీరు ఈ రెండు రోజుల వ్యవధిలో ఈ ప్రశ్నలకు మీరే సమాధానము ఇవ్వవలెనని , ఇది మీకర్తవ్యము అని మీకు తెలియ జేయుచున్నాము, సమాజము ముందర ప్రస్తుతము దోషిగా ఉన్నందున సమాధానము ఇవ్వవలసిన కర్తవ్యము మీది, మీ పూజ్య గురుదేవులది శ్రీ శ్రీ భారతీ తీర్థ స్వామివారి ది కూడా,

మీరు సత్పురుషులు, ధర్మమార్గములో ఉన్నవారు అని భావించి మీరు మొట్టమొదటిసారిగా క్రిందటి సారి విజయవాడ వచ్చినప్పుడు మీ గురుదేవులు శ్రీ భారతీ తీర్థ స్వామివారి యందు గౌరవ భావముతో , మిమ్ములను సాదరముగా " ఆంధ్ర విద్వత్ పరిషత్ సభకు " ఆహ్వానించితిమి , తదనంతరము వరంగల్ లో కూడా మీ వ్యవహారము చూసినాము, కానీ మీ అన్ని వ్యవహారములను నిశితముగా పరిశీలించిన పిమ్మట , కాలగతిలో మిమ్ములను , మీ గురువుగారిని పరీక్షించిన పిమ్మట ధర్మము విషయములో సంశయము లేకుండగా మీరు ధర్మమూ తప్పి ప్రవర్తించుచున్నారు అని అనేకమార్లు రుజువు అవ్వటముతో సరిదిద్దుకొంటారు అని భావించినాము కానీ అటుల జరుగుటలేదు, ప్రస్తుతము ఈ విషయము ధర్మపరిరక్షణ , లోక జన హితము ను దృష్ఠిలో ఉంచుకొని , ఆదిశంకరాచార్యులవారి, వారి ఆమ్నాయ పీఠాల పరిరక్షణ విషయములను దృష్ఠిలో ఉంచుకొని , మీరు తప్పు అని ఘంటా నాదముగా తెలియ జేయుచున్నాము , ఈ అంశములను ప్రమాణ బద్ధముగా నిరూపించెదము కూడా ,

ప్రస్తుతము ఈ విషయమునకు, పైన ఉల్లేఖము చేసినటివంటి ప్రశ్నలకు సంబంధించి యావత్తు సమాజానికి, ధర్మమునకు ఆంధ్ర దేశమునకు , యావత్ భారతావనికి భక్తులకు , విశేషముగా "పరిషత్" కు సమాధానము ఇవ్వవలసిన కర్తవ్యము మీది, అని బహిరంగముగా తెలియ జేయుచున్నాము ,

ఈ విషయమై మీరే స్వయముగా మీ సమాధానములు లిఖితపూర్వకముగా ఇవ్వవలెను, లిఖితపూర్వకంగా ఇచ్చుటకు అసమర్థులై, భయముతో చిత్తపలాయనమునకి ప్రయత్నించినా, మిమ్ములను "నకిలీ బాబా"గా నిర్ధారించి ఉద్ఘోషింపబడును ,

ఉద్ఘోషింపబడి సాదు సంత సమాజమునుండి, "పరిషత్" మూలకంగా శ్రీ అది శంకరాచార్యుల వారి "మఠ ఆమ్నాయ" శాసనము, ఆదేశము ప్రకారము మిమ్ములను "నిగ్రహించి", అధర్మముగా "దక్షిణామ్నాయ పీఠ" మును దుర్వినియోగము చేయు విషయమై మరియూ జ్యోతిర్మఠానికి , ద్వారకా మఠానికి ద్రోహమును తలబెట్టు కార్యములకు ప్రత్యక్ష ప్రోత్సాహము , చేయు మిమ్ములను బహిష్కృతులను చేయు నిర్ణయము చేయబడును,

ఒకవేళ భయముతో స్వహస్తాక్షరములతో లిఖితపూర్వకముగా మీరు సమాధానము

చెప్పలేరా? , ఈ విషయమై మీరు మీ సత్యత్వాన్ని నిరూపించుకోవలసిన అవసరము కర్తవ్యము కావున , ధార్మిక నిర్ణయము ధర్మ సభయందు , పరిషత్ మూలకంగా ప్రత్యక్షముగా చర్చ ద్వారా ఉద్ఘోషణము చేయబడును , పరిషత్ ధర్మ సభ ఏర్పాటు చేయబడును

మీరు ప్రస్తుతము రాజమహేంద్రవరం , తుని లో పర్యటన చేస్తున్నారని , మేము కూడా మిమ్ములను ధర్మము ప్రకారమే ఖండిచుటకే ప్రస్తుతము రాజమహేంద్రవరం వచ్చి ఉన్నాము , ధర్మ సభ యందు మీరు మీ సత్యత్వాన్ని నిరూపించుకోవటానికి మీరు సిద్ధమా ? , లేదా రెండురోజుల తరవాత ( జనాలని మోసముచేస్తూ చార్టెడ్ విమానంలో ఇక్కడనుంచి పారిపోవుటకు సిద్దామా ? మీరు అటుల పారిపోరు అని భావించుచున్నాము , పారిపోయిన మీది "విజయ యాత్ర అవ్వదు, మీరు మీరే నిర్ణ నిర్ణయించుకొని తెలియజేయుదురు,

**సభా స్థలను :** శ్రీ గాయత్రి పీఠ మందిరము, గోదావరి తీరము,

**పూర్వపక్షము** : శ్రీ విధుశేఖర భారతి, శృంగేరి మఠము

**ఉత్తరపక్షము** : శ్రీ గోవిందానంద సరస్వతి, బదరి , ద్వారకా మఠము ,

**నిర్ణాయకర్తలు** : యావత్తు సనాతన హిందూ విద్వత్ సమాజము , వేద, శాస్త్ర పండిత విద్వత్ పరిషత్ (రి),

కార్యక్రమము వేదిక ఏర్పాటుచేసి సంపూర్ణముగా లైవ్ ఇవ్వబడును , సత్యాంశములు పరిషత్ మూలకంగా ధర్మ బద్ధముగా యావత్తు సనాతన హిందూ విద్వత్ పండిత సమాజము , కార్యక్రమము వేదిక ఏర్పాటుచేసి సంపూర్ణముగా లైవ్ ఇవ్వబడును , సత్యాంశములు పరిషత్ మూలకంగా ధర్మ బద్ధముగా యావత్తు సనాతన హిందూ విద్వత్ పండిత సమాజము ముందర ఉంచబడును, మేము సమస్త ప్రజల ముందర , విద్వాంసుల ముందర మీరు ఒక ‘‘నకిలీ బాబా”, ‘‘నకిలీ” స్వామి, ధర్మము పేరుతొ భక్తులను , సమాజమును , ఆది శంకరాచార్యులు వారిని వారి, వారి సిద్ధాంతములకు విరుద్ధముగా ప్రవర్తిస్తూ ధర్మమును , భక్తులను మోసము చేయుచున్నారని సంకోచములేకుండగా , స ప్రమాణముగా నిరూపించెదము, ఈ విషయమై మీకు మేము పైన ఉదహరించిన, ప్రశ్నలు, మా పక్షమును ఖండిచు సామర్థ్యము, సాహసము, విద్వత్ ఉన్నయెడల , సభయందు నిరూపించుకోగలరు ,

ఒకవేళ మీరు మేము రాజమహేంద్ర వరమునందు ఏర్పాటు చేయు సభయందు, రాలేము అని అందురా , మేమె మీరు సంచారము చేయు ప్రదేశమునకు అది ఎక్కడైనా తుని సచ్చిదానంద తపోవనము అయినా అక్కడకు వచ్చెదము, అక్కడే మిమ్ములను ప్రశ్నించెదము మరియూ మీరు అధర్మ మార్గ గాములు, నకిలీ అని నిరూపించెదము ,

తుని ఆశ్రమము పరమ పూజ్యులు పరమహంస పరివ్రాజక శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామివారికి కూడా సవినయముగా ఈ విషయమును నివేదించుచున్నాము,
రాజమహేంద్రవరము నివాసులు శ్రీ శృంగేరి లో జరుగు "శ్రీ మహాగణపతి వాక్యార్థ సభా" అధ్యక్షులు శ్రీ మహా మహోపాధ్యాయ గౌరవనీయులు శ్రీ విశ్వనాధ గోపాలకృష్ణ శాస్త్రి గారికి కూడా ఈ విషయము తెలియ జేయుచున్నాము,

శ్రీ విధుశేఖర భారతి వారికి సమయము రెండు రోజలు మాత్రమే, మీరు నిర్ణయము చేసుకొని మాకు తెలియ జేయుదురు , మేమె రాజమహేంద్రవరమున సభ మేము ఏర్పాటు చేయుదుము , మీరు వచ్చి సమాధానము చెప్పగలరా ? లేదా మీరే సభ ఏర్పాటు చేసిన మేమే మీ సభకు వచ్చి మీరు తప్పు అని నిరూపించెదము , తునిలో తుని ఆశ్రమము నందు కూడా మీరు ఏర్పాటు చేసిన మేమె అక్కడకి వచ్చెదము, మీరు తప్పు అని నిరూపించెదము ,

**నియమము :** ఏ విషయములోనూ మోసము , దాపరికము , వంచనా లేకుండగా నాలుగు గోడల మధ్య రహస్యముగా కాకుండగా , ఏది జరిగినా బహిరంగ సభలో సమస్త ప్రజలు, విద్వత్ జనులు సమక్షమున వారు చూచుచుండ , (లైవ్ రికార్డింగ్ ) తో సహా జరగవలెను ,
మేము అడుగు ప్రశ్నలో ఏమైనా దోషములు ఉన్న , మా పక్షములో ఏమైనా దోషములు ఉన్నా బహిరంగముగా యావత్తు విద్వత్ జన సమూహము ముందర మమ్ములను నిర్భయముగా మీరు ప్రశ్న చేయవచ్చు , నిరూపించవచ్చు మేము తప్పు అని ,
శ్రీ విధుశేఖరులు మీరు ఎటువంటి సమాధానము చెప్పకుండగా , నాటకముగా , కుటిలముగా ఇచటనుండి ఆంధ్ర దేశము నుండి అతితెలివితో పలాయనము చేసినా , విషయమును

తప్పుదారి పట్టించు ప్రయత్నముచేసిన , రాజకీయ బలముతో పారిపోవు ప్రయత్నముచేసిన, మరుదినమే మేమె సభ ఏర్పాటుచేసి , బహిరంగముగా మీ తప్పులను అధర్మ మార్గమున మీరు చేయు పనులను సమస్త ప్రజలముందర పెట్టి , ధర్మ శాస్త్ర బద్ధముగా నిరూపించి మిమ్ములను, అది శంకరాచార్యులవారు ఆదేశము అనుసారముగా సంకోచము లేకుండగా " "अन्यथारूढपीठोऽपि निग्रहार्हो मनीषिणाम् అన్యథారూఢ పీఠోऽపి నిగ్రహార్హో మనీషిణామ్ " అనే సిద్ధాంతాన్ని అది శంకరాచార్యులవారు ఆదేశమును ఆధారముగా మిమ్ములను నిగ్రహము చేస్తూ "బహిష్కృతులుగా" , నకిలీగా ఉద్ఘోషణముచేయుబడును,

ప్రస్తుత పరిస్థితులలో తుని స్వామివారికి శ్రీ చరణులకు ఇది మీకు కూడా ఇబ్బందియే, పరీక్షే, ధర్మ సంకటమే అనిమాకు తెలుసు కానీ ప్రస్తుత పరిస్థితులలో ధర్మపరిరక్షణ విషయములో, ఆమ్నాయ పీఠముల పరిరక్షణ విషయములలో మేము అత్యంత కఠినముగా వ్యవహరించవలసిన సమయము, అది మా ధర్మమూ కావున , మేమే కాదు అది ఎవరైననూ సరే ధర్మమూ విషయములో , అనిత్యాని శరీరాణి అశాశ్వతమైన శరీర భావన వదలి ఎవరు ధర్మము పక్షమున ఉందురు అనేది తేటతెల్లముగా నిర్ణయముచేయబడవలెను ,

ప్రస్తుతము శ్రీ విధుశేఖరభారతి "విజయ యాత్ర" పేరుతొ ఆంధ్ర దేశమున సంచారము చేయుచూ మీ ఆశ్రమమునకు కూడా వచ్చుచున్నారు మేము వారిని, వారి అధర్మ కార్యములను, అధర్మ ప్రవర్తనను, యాత్రను ప్రశ్నించి , వారిని" పరిషత్" మూలకంగా ఖండించు చున్నాము , మా ప్రశ్నలకు సమాధానము చెప్పవలసిన బాధ్యత వారిది , వారి గురుదేవులది కూడా ( శ్రీ శ్రీ భారతి తీర్థ శ్రీ చరణులది స్వామివారిది కూడా ) వారిని మీరు గురు తుల్యులుగా భావించుచుందురు , ప్రస్తుతము మేము ధర్మబద్ధముగా అడుగు ప్రశ్నలకు సమాధానములు ఇవ్వవలసిన బాధ్యత వారిది కావున , మేము రాజమహేంద్రవరములో సభ ఏర్పాటుచేసెదమని వచ్చి వారు సమాధానములు చెప్పవలెనని, ఈ పత్రమును వ్రాయుచున్నాము ,

ఒకవేళ వారికి సమయము అభావముతో ఇక్కడకు రాలేకపోయిన , వచ్చి సమాధానము ఇచ్చుట యందు భయముతో ఏమి సమాధానము చెప్పక ప్రస్తుత పరిస్థితులనుంచి పలాయనం చేయుటకు ప్రయత్నించిన అది ధర్మమూ కాదు కావున, ఒక వేళా ఆయన ఇచ్చటకు రాకున్నా

మీ ఆశ్రమమమునందు సభాఏర్పాటుచేయుటకు మీకు అవకాశము ఉన్నదా ? , అనుగ్రహముతో తెలియజేయగలరు , ఉన్నచో ఈ విషయము వారికి కూడా తెలియజేయుదురు ,

శ్రీ విధుశేఖరులు సూచన : మాప్రశ్నలకు సమాధానముచెప్పకూడగా పారిపోవు ప్రయత్నము చేసిన , శృంగేరీ ఉత్తరాధికారులు అను విషయము బహుదూరము , ఇది కాదుకదా అసలు మిమ్మల్ని ధర్మము తప్పి చరించిన నకిలీ బాబాగా నిస్సంకోచముగా ఉద్ఘోషణము చేయవలసి ఉండును , లేని యెడల, మీరు ప్రమాణ యుక్తమైన సమాధానములు చెప్పలేని , చెప్పకుండగా తప్పించుకొని పోవు పక్షమున మిమ్ములను అధర్ములుగా , నకిలీగా, ఉద్ఘోషణ

ఈ ఉత్తరమునకు ప్రత్యుత్తరము ఇచ్చుట మీ బాధ్యత అని తెలియ జేస్తూ , సంపూర్ణ ఆంధ్ర దేశమును అనుగ్రహించమని శ్రీ వెంకటేశ్వరుని మనసారా మేము ప్రార్థిస్తూ , ,

ఈ విషయమైన "ఆంధ్ర విద్వత్ పరిషద్" మాధర్మముగా కర్తవ్యముగా త్వరలోనే సంపూర్ణ విద్వత్ మండలితో తగు భవిష్యత్ చర్యలకై భారతదేశములో గల పరంపరగా గత మాన్య పీఠాధిపతులతో, మఠాధిపతులతో , ధర్మాచార్యుల తో కలసి భవిష్యత్ చర్యలకై తగు చర్యలు పరిషత్ కార్యప్రణాళిక చేయుచున్నాము అని తెలియజేయుచున్నాము ,

- \-

జయ
విరూపాక్ష

(Sri Sri Sri Govindananda
Saraswati Swami Ji)
FOUNDER TRUSTEE

శ్రీ గోవిందానంద సరస్వతీ

आन्ध्र विद्वत् परिषद्

**ప్రతి :1.** శ్రీ శ్రీ పరమ పూజ్య జగద్గురు శంకరాచార్యులు వారు, శ్రీ పూర్వామ్నాయ పూరి గోవర్ధన పీఠము,

2. బదరి పీఠము రిక్తము,

3. ద్వారకా పీఠము రిక్తము,

4.శ్రీ జగద్గురు శంకరాచార్య ఉత్తరామ్నాయ బదరి జ్యోతిర్మఠ సేవా సమితి,

**Andhra Vidwat Parishad (Reg.No.49/2015)**
, Chodavarapu vari Street, Governorpet, Vijayawada-520002
More info:, 8500211114/8762711113, apvidwatparishad@gmail.com